"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 13.09.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో 139 వ చర్చ **"తెలంగాణ రాష్ట్రం-పాఠశాల విద్యలో చరిత్ర పాఠాలు"** అనే అంశపై వక్తలు: శ్రీ తడకమళ్ళ వివేక్, తెలంగాణ హిస్టరీ సొసైటీ, శ్రీ ఉపేంద్ర రెడ్డి, కన్సల్‌టెంట్ ఆన్ ఎడ్యుకేషనల్ రిఫార్మ్స్, ఆఫీస్ ఆఫ్ కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డా।। జి. లచ్చయ్య, రిటైర్డ్ డైట్ లెక్చరర్, నిజామాబాద్, విద్యావేత్త, రైటర్, కాలమిస్ట్, శ్రీ కె. రవిచందర్, తెలంగాణ గురుపుల ఉపాధ్యాయ సంఘం, శ్రీ గాజుల శ్రీధర్, సెక్రటరీ, తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్....తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

తెలంగాణ సమాజం మొత్తం మహోన్నత ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది. ప్రస్తుతం నవ తెలంగాణ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నంలో మొదటి అంశంగా విద్యా విధానంలో మార్పులను తీసుకోవాల్సి ఉంది. రేపటి తరాలకోసం సాదించుకున్న తెలంగాణలో నేటి బాలలే రేపటి పౌరులు., రేపటి పౌరులే రేపటి పౌరులే పాలకులు. కావునా ఆ బాలలకు ఎటువంటి పాఠాలు మనం చెపుతున్నాం అనేది ముఖ్యం.

వాస్తవంగా ఒక సమాజం యొక్క ఉనికి, సంస్కృతి మొదలైనవి తెలుసుకునే అవకాశం, వాటి నుంచి పాఠాలు నేర్చుకుని వాటి స్ఫూర్తిగా వర్తమానాన్ని ఎట్లా నిర్మించుకోవాలో తెలుస్తుంది. అది కేవలం చరిత్ర ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. కానీ ప్రస్తుతం ఆర్ట్స్ మరియు సామాజిక శాస్త్రాలు ఒక ఆదరణ లేని సబ్జెక్టుగా నెట్టివేయబడ్డాయి.కానీ చరిత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నది. ప్రముఖ చరిత్రకారుడు ఇ.హెచ్ కార్ చెప్పినట్లు చరిత్ర అనే నిధిలో నీవు తవ్వుతున్నకొద్దీ బంగారు రేణువులు దొరుకుతాయి అని సముద్రంలో వలవేసి చేపలు పట్టడం లాగా ఉంటుంది అని చెప్పడం జరిగింది. కాబట్టి చరిత్ర రచన చాలా క్లిష్టమైన సమస్య. దీన్ని దృష్టిలో ఉంచుకుని చరిత్రను అర్ధం చేసుకోవాలి. చరిత్రలో కేవలం పాలకుల చరిత్రనో, కేవలం పాలితుల చరిత్రనో, పీడితుల చరిత్రనే మారతమే వ్రాస్తాను అనడం కాదు. వీటన్నింటిని కూర్చి సమగ్రమైన అంశాన్ని వ్రాయడమే చరిత్ర. అయితే చరిత్రతోపాటు మానవీయ విలువలు పూర్తిగా అంతరించిపోతున్న సందర్భంలో సమాజ శాస్త్రం ఆవశ్యకత చాలా అవసరం. రాజనీతి శాస్త్రం, అర్ధశాస్త్రం, పరిపాలన శాస్త్రం, తత్వ శాస్త్రాలను అభివృద్ధిపరచాలి అని వక్తలు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రపాలకులు కేవలం ఆంధ్ర సంస్కృతిని ఎత్తిపట్టేవిధంగా ఉన్న పాఠాలను తప్పనిసరిగా మార్చాలి. పొట్టిశ్రీరాములుగారు ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగం చేశారు అని వ్రాయడంలాంటివి తెలంగాణ పాఠ్యాంశాలలో చేర్చాలి. తెలంగాణ చరిత్రలో వట్టికోట ఆళ్వారుస్వామి, జయశంకర్, కాళోజీ, దొడ్డి కొమురయ్య, కొమురుభీం లాంటి తెలంగాణ పోరాటయోధుల జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలో చేర్చాలి. వాటితోపాటు తెలంగాణ పోరాట చరిత్రను, బైరాన్‌పల్లి సంఘటనలులాంటివి తెలంగాణలో పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. వీటితోపాటు స్వాతంత్ర్య సమరయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీగారి జీవిత చరిత్రను చరిత్ర పాఠ్యాంశాలుగా చేర్చాలి.

తెలంగాణలో ఉన్న గిరిజన జాతులు, వాళ్ళ చట్టాలు, వారి సంస్కృతి, వారి జీవన విధానం, మరియు కళలు మొ।। వాటిని పాఠ్యాంశాలుగా చేర్చాలి. తెలంగాణలో ఉన్న ప్రముఖంగా ఉన్న చెంచు, కొండరెడ్డి లాంటి జాతులు, అంతరించిపోతున్న సంస్కృతిని కళలను, చారిత్రక ఘట్టాలను, ప్రదేశాలను, తెలంగాణ సాయుధ పోరాటం, 1969 తెలంగాణ ఉద్యమం, ప్రస్తుత తెలంగాణ ఉద్యమం గురించి చరిత్రలో చేర్చాలి అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చందా రాములు, దత్తప్రసాదరావు, ఇ.శివరాములుగౌడ్, టి.పాండురంగారెడ్డి, టిఆర్‌సి ఛైర్మన్ వేదకుమార్, ఎం.సుధాకర్, నర్సింహం, గోపాలస్వామి, బి.వెంకటేష్, గోవింద్, రావి వేణుగోపాల్‌రెడ్డి, ముత్తయ్య, కె.రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**--తెలంగాణ రిసోర్స్ సెంటర్**